యువతకు నైపుణ్యాభివృద్ధిలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - కాకినాడ

ఎపి స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎపి ఉపాధి కల్పన అభివృద్ధి సంస్థ సౌజన్యంతో నిరుద్యోగ మైనారిటి యువతకు నైపుణ్యాభివృద్ధిలో వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం.సునీల్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందగోరు అభ్యర్థులకు శిక్షణా కాలంలో ఉచిత వసతి, యూనిఫారం, భోజనం, స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ 3 నెలలు ఉంటుందని, శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఎన్ఎస్‌డిసి ద్వారా సర్టిఫికేట్ ఇస్తామన్నారు. అర్హులైన మైనారిటీ అభ్యర్థులు వారి విద్యార్హతలు, అన్ని వివరాలతో బయో డేటాను కాకినాడ రామారావు పేటలోని మైనారిటిస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 0884-2351483ను సంప్రదించాలని అన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలకు సిద్ధం

- పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు
- ప్రజా చైతన్య, విద్యా, సాహిత్య, మహిళా సదస్సులు
- మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎసిలు హాజరు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 17వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలు (స్వర్ణోత్సవ మహాసభలు) ఆదివారం నుంచి కాకినాడలో నాలుగు రోజుల పాటు జరగనున్నాయి. పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరగనున్న ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు 20 వేల మంది ఉపాధ్యాయులు హాజరు కానున్నారు. ప్రతినిధి వర్గంగా సుమారు 1000 మంది పాల్గొంటారు. ఉపాధ్యాయ ఉద్యమానికి భవిష్యత్తు దిశా నిర్దేశం చేయడానికి సిద్ధమవుతున్నాయి. 2000 సంవత్సరంలో 15 వ మందితో కాకినాడలో ఘనంగా రజతోత్సవాలను జరిపారు. మళ్లీ ఇప్పుడు 14 ఏళ్ల తర్వాత స్వర్ణోత్సవాలకు కూడా కాకినాడ వేదిక అయ్యింది. 1974లో మొదటి మహాసభలు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించారు.

వివిధ సదస్సుల నిర్వహణ

తొలి రోజు మధ్యాహ్నం యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరగనున్న 'ప్రజా చైతన్య సదస్సు'ను ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కె.నాగేశ్వర్ ప్రారంభిస్తారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులు ప్రసంగిస్తారు. సాయంత్రం యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన ఉద్యమ సదస్సు జరుగుతుంది. రెండో రోజు ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎస్.కుమార్ రాజా అధ్యక్షతన జరగనున్న 'సాహిత్య సదస్సు'ను ప్రముఖ సాహితీ విశ్లేషకులు తెలకపల్లి రవి ప్రారంభిస్తారు. సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు, కంగార మోహన్, ప్రముఖ కథా రచయిత ఎ.అప్పలనాయుడు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావులు ప్రసంగిస్తారు. మధ్యాహ్నం యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కుసుమకుమారి అధ్యక్షతన జరగనున్న 'మహిళ సదస్సు'ను ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణ కుమారి ప్రారంభిస్తారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావలే, హైకోర్టు మాజీ న్యాయమూర్తి టి.రజని, ప్రముఖ సామాజిక కార్యకర్త కె.వసుంధర తదితరులు ప్రసంగిస్తారు. రెండో రోజు సాయంత్రం కాకినాడ నగర వీధుల్లో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన జరగనుంది.

మూడో రోజు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రతినిధుల సభ ప్రారంభం కానుంది. చివరి రోజు యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి.ప్రభాకర వర్మ పర్యవేక్షణలో 50వ జనరల్ కౌన్సిల్ (నూతన కమిటీ) ఎన్నిక జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

నూతన శోభను సంతరించుకున్న కాకినాడలోని యుటిఎఫ్ భవనం

సభాస్థలి ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు, బృందం

కాకినాడ చేరుకున్న జాతాలు

1974 యుటిఎఫ్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు 16 విద్యా, వైజ్ఞానిక మహాసభలు వివిధ ప్రాంతాల్లో జరిగాయి. ప్రస్తుతం 17వ రాష్ట్ర యూటిఎఫ్ విద్యా, వైజ్ఞానిక మహాసభలు (స్వర్ణోత్సవాలు) కాకినాడ పి.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నుంచి జరుగనున్న నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన 16 ప్రాంతాల జాతాల జెండాలతో ఆయా ప్రాంతాల కార్యకర్తలు శనివారం సాయంత్రం కాకినాడ చేరుకున్నారు. ఈ సందర్భంగా జాతా జెండాలతో కాకినాడ నగరంలో ప్రదర్శన జరిపారు. నేడు జరగనున్న ప్రారంభ సమావేశంలో ఆయా 16 జాతా జెండాలను సమావేశం ఆవరణలో ఆవిష్కరిస్తామని యుటిఫ్ నాయకులు తెలిపారు.

వాలంటీర్ల దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేష బాబ్జి

2వ రోజుకు వాలంటీర్ల దీక్షలు

ప్రజాశక్తి - కాకినాడ

ఎపి గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జరుగుతున్న దీక్షలు శనివారం నాటికి 2వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోరుతూ అంగన్‌వాడీల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని వాలంటీర్లు పోరాడాలని పిలుపునిచ్చారు. వాలంటీర్ల భుజంపై తుపాకీ పెట్టి జగన్‌మోహన రెడ్డిని టార్గెట్ చేసే ఎత్తుగడను కూటమి నాయకులు మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల ముందు చెప్పినట్లుగా రూ.10వేలు వేతనంతోపాటు, వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27న విజయవాడలో జరిగే రాష్ట్ర సదస్సుకు అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో వాలంటీర్లు హాజరై జయప్రదం చేయాలని కోరారు. పండగ రోజుల్లో కూడా వాలంటీర్లను పస్తులతో గడిపేలా చేసిన చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మాలకా రమణ, వాలంటీర్ల సంఘం జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు ప్రకాష్, వరుణ్‌కుమార్, సతీష్, వరలక్ష్మి, కె.దుర్గా పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ఆదరించాలి: కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

చేనేత వస్త్రాలు ఆదరించాలని ప్రతీ ఒక్కరూ ఆదరించాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. శనివారం స్థానిక ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకం-2025ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల చేనేత వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్ర ఒకటన్నారు. చేనేత పరిశ్రమపై సుమారు 1, 77, 447 మంది చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చేనేత పరిశ్రమల సంక్షేమం కోసం వివిధ పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్విని పరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేనేత, జౌళి శాఖ పరిశ్రమకు అనుసంధానించబడిన వివిధ సంస్థలతో కలిసి పని చేస్తుందని వారికి నిరంతరం ఉపాధి కల్పించడానికి, వాటి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి, ప్రచారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ చేనేత వస్త్రాల ప్రదర్శనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా చేనేత హస్తకళల కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ ప్రదర్శన 11వ తేదీ వరకు ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఛైర్మన్ తోట సుధీర్, చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కె.కన్నబాబు, డిహెచ్‌టిఒ కె పెద్దిరాజు, ఆర్‌డిడి బి.ధనుంజయ్, ఎడి సాయిబాబా, వివిధ జిల్లాలకు చెందిన ఎడిలు, సిబ్బంది పాల్గొన్నారు.

స్టాల్‌ను తిలకిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎంఎల్‌సి పద్మశ్రీ

సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - పిఠాపురం, కాకినాడ

ప్రతి విద్యార్థిని సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బిసి కళాశాలలో సావిత్రిభాయ్ పూలే జయంతిని శనివారం నిర్వహించారు. తొలుత సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జి.చిన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిభాయ్ చిన్నప్పటినుంచి ఎన్నో సమస్యలను, ఒడుదుడుకులను ఎదుర్కొని మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సిద్ధు, హాస్టల్ వార్డెన్ కల్పనా, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కాకినాడలో చేయూత సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ చేయూత భవన్‌లో చావిత్రీభాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ పాల్గొని మాట్లాడారు. చేయూత సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవికుమార్, అలీ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో డిఇఒ నాయుడు వెంకటేశ్వరరావు, కరప ఎంఇఒ బులిక్కృష్ణవేణి, పెదపూడి ఎంఇఒ సత్యనారాయణ సాహితీ స్రవంతి కాకినాడ అధ్యక్షులు మార్ని జానకి రామ్‌చౌదరి, చేయూత సంస్థ కాకినాడ జిల్లా అధ్యక్షురాలు సురభీ శారద, ఫైనాన్స్ సెక్రటరి చింతా నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలను అందుకున్న ఉపాధ్యాయులు

స్విమ్మర్ శ్యామలకు ఘన సత్కారం

ప్రజాశక్తి - కాకినాడ

అంతర్జాతీయ వాటర్ స్విమ్మర్ గోలి శ్యామలను ఐడియల్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పి.చిరంజీవిని కుమారి శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.చిరంజీవినీకుమారి మాట్లాడుతూ విశాఖ నుంచి కాకినాడ వరకు బంగాళా ఖాతంలో 150 కిలోమీటర్లు స్విమ్మింగ్ చేసి రికార్డు సృష్టించడం అభినందనీయమన్నారు. సత్కార గ్రహీత గోలి శ్యామల మాట్లాడుతూ 2021లో భారత్ -శ్రీలంక మధ్య ఉన్న పాక్ జల సంధి 30 కిలోమీటర్ల పొడవున ఈది తొలి మహిళా స్విమ్మర్‌గా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. అలాగే 2019లో అరేబియా మహా సముద్రంలో జరిగిన ఈత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించానని చెప్పారు. మహిళలు ఆశయం, ఆసక్తి, ఏకగ్రత కనబరిస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చునని ఆమె సూచించారు. అకాడమిక్ డైరెక్టర్ ఎం.రంజిత్ మాట్లాడుతూ స్విమ్మింగ్‌లో శిక్షణ తీసుకుని అంతర్జాతీయ స్థాయిలో రాణించడం సాధారణమైన విషయం కాదన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.సత్యనారాయణ మాట్లాడుతూ సాహస యాత్ర చేసిన శ్యామలని స్ఫూర్తిగా తీసుకొని నచ్చిన క్రీడారంగంలో శిక్షణ పొంది వివిధ పోటీలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.భరతలక్ష్మి, పద్మజావాణి, ఎం.జానకిచౌదరి, మురళీ పాల్గొన్నారు.

స్విమ్మర్ శ్యామలను సత్కరిస్తున్న చిరంజీవినీకుమారి

జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

చిన్నింపేట జీడిపిక్కల కార్మికులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. శనివారం నాటికి కార్మికులు చేపట్టిన ఆందోళన 50వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఎదుట 50వ అంకె వచ్చేలా కూర్చుని తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. గత 50 రోజులుగా ఉపాధిని కోల్పోయిన కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం, యాజమాన్యం కనీసం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే స్పందించి ఫ్యాక్టరీ తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ధర్మాజీ, బి.ఆది, ఎం.కాంతారావు, రామదుర్గ, జయలక్ష్మి, అన్నపూర్ణ, శివలక్ష్మి, పాపారత్నం, చంటి, వరలక్ష్మి పాల్గొన్నారు.

50 సంఖ్య నమూనాలో కార్మికులు నిరసన

సూరిబాబుకు ఎంఎల్ఎ దాట్ల పరామర్శ

ప్రజాశక్తి - కరప

అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ చాగంటి సూరిబాబును ఎంఎల్ఎ దాట్ల బుచ్చిరాజు పరామర్శించారు. ఇటీవల సూరిబాబు తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలోనే శనివారం ఆయన చాగంటి సూరిబాబు స్వగృహానికి చేరుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం పెదబాబు, గొర్రెల వెంకన్న, సాదే వీరరాఘవులు, మేడిశెట్టి నాయుడు, పాల్గొన్నారు.

బాధితులకు ముదునూరి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - శంఖవరం

మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎంఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, వైసిపి నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు పరామర్శించారు. పెద మల్లాపురంలోని బలం కన్నయ్య, జి.రాజు, వీరి వెంకట్రావులకు చెందిన ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేలు, 25 కేజీల చొప్పున బియ్యాన్ని అందజేశారు. వేలంగి గ్రామంలో పెయ్యల అప్పారావు కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమల్లాపురం, వేలింగి సర్పంచులు గుండు నాగదేవి, మేకల సుబ్బలక్ష్మి, బౌరుబోక సర్పంచ్ దిడ్డి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు దూరాజు నారాయణ, వైసిపి నాయకులు జీడం గణేష్, టి.రాములమ్మ, బొడ్డు.లక్ష్మి, ఎం.లావరాజు, కె.తాతబాబు, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధురాలికి సాయం అందిస్తున్న ముదునూరి

గ్రామీణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కోటనందూరు

రామచంద్రపురంకు చెందిన గణిత అకాడమీ నిర్వహించిన గణిత టాలెంట్‌లో స్థానిక ఎవిఎం కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. చింతకాయల కుమార్‌శివనూకేష్ 3వ ర్యాంక్, 7వ ర్యాంక్ మీడతానా కౌసిక్దార్ సాధించారు. రామానుజన్ షీల్డ్‌లను శనివారం విజేతలకు ఎంఇఒ ఎవిఎస్.శ్రీనివాస్, ఎవిఎం కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అల్లు విష్ణుమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యార్థులను సైతం వెనక్కి నెట్టి, మన గ్రామీణ ప్రాంత విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

చిన్నారిని సత్కరిస్తున్న నిర్వాహకులు

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

జిల్లాలోని పలు భవిత కేంద్రాల్లో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో విద్యా శాఖ అధికారులు పాల్గొని బ్రెయిలీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాజులూరు అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ అని స్థానిక జడ్‌పి పాఠశాల హెచ్‌ఎం పంపన కృష్ణమూర్తి అన్నారు. శనివారం స్థానిక ఎంపిపి ప్రధాన పాఠశాలలోని భవితా కేంద్రంలో బ్రెయిలీ జయంతి పాఠశాల హెచ్‌ఎం పద్మావతి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, బషీరా, జయప్రకాష్, శివ పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో హెచ్‌ఎం ఎంఎల్.శివజ్యోతి అధ్యక్షతన లూయిస్ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ విఆర్‌కె.చౌదరి, చంద్రమాంపల్లి జడ్‌పి హైస్కూల్ ఐఇడిఎస్ఎస్ టీచర్ భవాని, శాంతి వర్ధన ఎన్‌జిఒ స్పెషల్ ఎడ్యుకేటర్ దుర్గాప్రసాద్ మాట్లాడారు. ఐఇఆర్‌పిలు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న సదుపాయాలను వివరించారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అందజేసిన హాట్ బాక్స్‌లను విద్యార్థులకు అందజేశారు. **సామర్లకోట** స్థానిక భవిత విద్యా కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవిత సిబ్బంది అనిత, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక భవిత కేంద్రంలో రాజీవ్‌గాంధీ మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం టి.రమేష్ అధ్యక్షతన బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు కె.శ్యాంబాబు, కెటి.నారాయణదాస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యమోహన్‌రెడ్డి, భవిత ఐఇఆర్‌పిలు బండి రాజకుమార్, కె.ప్రసూనా, భవిత విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో విద్యార్థికి బహుమతి అందిస్తున్న ఎంఇఒ చౌదరి

ఇన్‌ఛార్జ్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

నగర పంచాయతీ మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా ఎన్.కనకారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మంచినీటి వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి సిబ్బందికి పని సూచనలు చేశారు. ప్రస్తుతం ఆయన పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

కార్టూ'నిజం'

రూపాయి విలువ పతనం!

మిడ్డే మీల్స్‌తో ఉత్తీర్ణతా శాతం పెంపు

జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం శనివారం నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాజులూరు స్థానిక జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా చర్యలు చేపడుతుందన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేలా చర్యలు చేపడుతుందన్నారు. మెగా డిఎస్‌సి ద్వారా 16,500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందన్నారు. గత వైసిపి పాలనలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని విమర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్.శ్రీనివాస్, విద్యార్థులు అక్షయ, సౌజన్యలు కళాశాలలో కొన్ని సమస్యలు పరిష్కరించాలని మంత్రి సుభాష్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యాళ్ళ కృష్ణారావు, లకాని కృష్ణచైతన్య, పేపకాయల నారాయణరావు, కోట తాతబ్బాయి, డేగల వెంకటసతీష్ పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్, ఎంఎల్ఎ నిమ్మకాయల రాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులతో పాటు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తుందన్నారు. ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ శిథిలమవుతున్న పాత భవనాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గోకినా సునేత్రాదేవి, కమిషనర్ ఎ.శ్రీవిద్య, డిఇఒ జి.నూకరాజు, ఎడి వినయ్‌మోహన్, మండల తదితరులు పాల్గొన్నారు **ఏలేశ్వరం** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు, డ్రాప్ అవుట్స్‌ను తగ్గించేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం దోహదం చేస్తుందని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మీసాల రాజు, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, టిడిపి నాయకులు చిక్కాల లక్ష్మణరావు, ఎస్‌జివి.సుబ్బరాజు, సూతి వీరప్రభాకర్, బస ప్రసాద్, మైరాల కనకారావు, ప్రిన్సిపల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు. **గొల్లప్రోలు** స్థానికప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బస్వా చిట్టిబాబు, బలిరెడ్డి గంగబాబు, గుండ్ర సుబ్బారావు, బి.శివప్రసాద్, ప్రిన్సిపల్ గోవిందు, అధ్యాపకులు పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తులూరి నాగబాబు, ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడపా భరత్‌బాబు, మంగరౌతు రామకృష్ణ, హైస్కూల్ హెచ్‌ఎం ఎవిఎస్.రంగారావు, అధ్యాపకులు సిహెచ్ రాంబాబు, ఎంవిఎస్.సుబ్బలక్ష్మి, పివిఎస్.ప్రసాదరావు, ఎస్.సింహాచలం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక పిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిఆర్. ఒకేషనల్ కళాశాల, ఎస్‌డి ఉమెన్స్ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. **తాళ్లరేవు** స్థానిక జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెవి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్‌సాగర్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, నాయకులు ధూళిపూడి వెంకటరమణ, కట్టా త్రిమూర్తులు, అత్తిలి బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో భోజనాలు వడిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎంఎల్ఎ

కాజులూరు సభలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

పాలకులు మారినా.. మారని పాలన..

గోదారి గలగలలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పాలకులు మారినా పాలన మారలేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వం కొలువు దీరి 6 నెలలు గడిచింది. గోదావరి ఒడ్డున ఉన్నా సామాన్యులకు ఇసుక అందని ద్రాక్షలా మారింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు 4 రెట్లు అదనంగా విక్రయాలు జరుగుతున్నాయి. అక్రమార్కులకు కళ్లెం వేస్తామంటూ గత నెలలో కొన్ని రీచ్‌లను అధికార యంత్రాంగం చేసిన హడావుడి నేతి బీర చందంగా మారింది. తెరవెనుక రాజకీయ పెద్దలు చక్రం తిప్పటమే ఈ దుస్థితికి కారణమని తేటతెల్లమౌతోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను ఎండగడ తామంటూ ప్రకటించిన కూటమి నేతలే తిరిగి అక్రమాలు, అవినీతికి పాల్పడటం విమర్శలకు దారి తీస్తోంది. ఇప్పటికైనా ఇసుక సరఫరాపై దృష్టి సారించి సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. అదే విధంగా సూపర్ సిక్స్ పేరుతో కూటమి ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. నూతన సంవత్సరంలోనైనా ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

గజ.... గజ....

రాత్రి ఉష్ణోగ్రతలు క్రమ క్రమంగా పడిపోతు న్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది. ఫలితంగా ప్రజారోగ్యంపైనా ప్రభావం పడుతోంది. గత వారం రోజులుగా జ్వర పీడితుల సంఖ్యా రోజు రోజుకీ పెరుగుతుంది. ఈ నేప థ్యంలో పెద్ద సంఖ్యలో జ్వరపీడుతులు జిల్లా కేంద్ర ఆసు పత్రులకు తరలి వస్తున్నారు. రాజమహేంద్రవరం, కాకినాడ ఆసుపత్రులతోపాటు, అమలాపురం ఆసుపత్రిలోనూ ఔట్ పేషెంట్స్‌తో పాటు ఇన్ పేషెంట్స్ సంఖ్యా పెరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల లేమి వెంటాడటంతో ప్రజలు ప్రయివేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. వివిధ రకాల పరీక్షల పేరుతో ఆసుపత్రుల యాజమాన్యాలు రోగుల జేబుల కు చిల్లు పెడుతున్నాయి. సీజనల్ వ్యాధుల రీత్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వసతులు సౌకర్యాలు మెరుగుపర్చితే కొంత మేర భరోసా లభించే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణీకులపై పండుగ భారం

ప్రయాణీకులపై పండుగ భారం పడుతోంది. క్రిస్‌మస్, నూతన సంవత్సరంతోపాటు, సంక్రాంతి నేపథ్యంలో బస్సులు, రైళ్లలో రాకపోకలు పెరిగాయి. పెరిగిన రద్దీకి అనుగుణంగా ఆర్‌టిసి బస్సులు పెంచినప్పటికీ రిజర్వేషన్‌లు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రయాణీకులు ప్రయివేట్ ఆపరేటర్లను ఆశ్రయించక తప్పడం లేదు. సాధారణ ఛార్జీలకు మూడు రెట్లు అదనంగా వసూలు చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి అదనంగా వసూలు చేసే ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రయాణ అవసరాలకు తగ్గట్టుగా సర్వీసులు పెంచాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

సమరోత్సాహంతో మహాసభలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిపిఎం నిర్వహించిన మహాసభలు ఆ శ్రేణుల్లో సమరోత్సాహాన్ని నింపాయి. గత మూడేళ్లలో నిర్వహించిన ఉద్యమాలను సమీక్షించుకోవటంతో పాటు భవిష్యత్ కార్యచరణను ఈ మహాసభలు దిశా నిర్దేశం చేశాయి. గడచిన 6 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత మూట గట్టుకుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై ఈ మహాసభలలో నాయకులు ఎండగట్టారు. పాలకుల విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమరశంఖం పూరించారు.

నేరాలు ఘోరాలు

దాడి కేసుపై విచారణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

తాళ్ల పొలం వద్ద దళిత యువకుడు పండు రమేష్ పై దాడి చేసి మోటార్ సైకిల్ దహనం చేశారన్న కేసు పై రామచంద్రపురం ఇన్‌ఛార్జి డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ శనివారం విచారణ చేపట్టారు. సంఘటనా స్థలంలో కాలిన మోటార్ సైకిల్ ఆయన పరిశీలించారు. అదేవిధంగా కేసు విచారణలో భాగంగా పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. ఆయన వెంట ద్రాక్షారామం పోలీసులు ఉన్నారు. ఇది ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు కావడం వల్ల తాను దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి డిఎస్‌పి వివరించారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - కోటనందూరు

తుని పట్టణంలోని కొండారు పేటకు చెందిన గడ్డం అర్జున్ నిర్వహిస్తున్న కిరాణా దుకాణంలో 200 కేజీల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో శనివారం కిరాణా దుకాణంను తనిఖీలు చేయగా 10 బస్తాల్లో పిడిఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామని సిఐ ఎం.గీతావిశ్వనాథ్ తెలిపారు. సంబంధిత సమాచారాన్ని తహశీల్దార్‌కు ఇచ్చి స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులకు అందజేసినట్లు తెలిపారు. అందజేయడం జరిగిందని అన్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న బియ్యం సుమారు 200 కేజీలు ఉన్నాయని తహశీల్దార్ జివిఎస్.ప్రసాద్ తెలిపారు.

గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - శంఖవరం

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు. శనివారం మండపం సెంటర్లో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయిని గుర్తించినట్లు తెలిపారు. చింతపల్లి అటవీ ప్రాంతం నుంచి చెన్నైకి 9.115 కేజీల గంజాయిని తరలిస్తుండగా మహబూబ్‌నగర్‌కు చెందిన గంజి నరసింహం, కాంచీపురంకు చెందిన రామచంద్రలను అరెస్టు చేసినట్లు తెలిపారు. గంజాయితోపాటు, ద్విచక్రవాహనాన్ని, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి పెద్దాపురంలో సారా తయారు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. అలాగే సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. ఇద్దరు ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు చిట్టిబాబు, ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - నల్లజర్ల

పోతవరంలో బస్సు కోసం ఎదురు చూస్తున్న మహిళను ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు అయ్యాయి స్థానికులు 108లో కొయ్యలగూడెం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. దేవరపల్లి మండలం త్యాజంపూడికి గుమ్మడి సుబ్బలక్ష్మి శనివారం పనికి వెళ్లే క్రమంలో బస్సు కోసం వేచి చూస్తుండగా ఒక ట్రాక్టర్ డ్రైవర్ మద్యం సేవించి మితిమీరి వేగంతో నడపడంతో ఒక బైకును ఢీ కొట్టి అనంతరం సుబ్బలక్ష్మిని ఢీకొన్నాడు. సుబ్బలక్ష్మికి చేతి గూడ జారిపోవడంతో పాటు తలకు బలమైన గాయం అయ్యింది. ఆబమె పరిస్థితి విషమంగా ఉండడంతో రాజమండ్రిలోని జిఎస్ఎల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



పాఠశాలకు పోడియం బహూకరణ

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక జడ్‌పి పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చిన్ని బాలాజీ బంధువులు పెనుగొండ వెంకటరమణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి వెంకటరమణమ్మ పోడియంను శనివారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రమణమ్మను పాఠశాల హెచ్‌ఎం కోళ్ల రాంబాబు, ఎస్ఎంసి ఛైర్మన్, సభ్యులు అభినందించారు.

ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేటలోని ఎసిటి సైన్స్ సెంటర్లో శనివారం వడ్లమూరు జడ్‌పి హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ విద్యార్థులకు భౌతిక శాస్త్రానికి సంబంధించిన యాసిడ్స్, బేసెస్, సాల్ట్ లతో ప్రాక్టికల్స్, ఆటో ట్రాఫిక్ న్యూట్రిషన్, ఎటిరోపిక్, కిరణ జన్య సంయోగ క్రియ తదితర అంశాలపై ప్రయోగాలు చేయించారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాని సిపిఎం మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ప్రత్తిపాడులో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నా ప్రధానమంత్రి మోడీ కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నిట్ల శ్రీను, పోసపల్లి రమణ, కె.సతీష్,కుమార్, ఏ.వీరబాబు, మంగలక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

మన ఊరు శుభ్రత కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్లాడి

మల్లాడి ఆధ్వర్యంలో 'మన ఊరు శుభ్రత'

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజల స్వచ్ఛంద సేవా సంస్థ, దాతల సహకారంతో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో 'మన ఊరు శుభ్రత' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సుమారు 50 ట్రాక్టర్లతో 500 మంది సిబ్బందితో పారిశుధ్య కార్యక్రమాన్ని జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెచ్ఆర్ స్క్వేర్ సంస్థ పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గతంలో యానాం ప్రజల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 250 మంది పారిశుధ్య సిబ్బంది పనిచేస్తే ప్రస్తుతం హెచ్ఆర్ స్క్వేర్ సంస్థ 50 మందితో పనిచేయించి గతం కంటే నాలుగు రెట్లు ప్రజ ధనం దోచుకుంటుందన్నారు. గతంలో మాదిరిగానే యానాం ప్రజల స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారానే పారిశుధ్యంలో నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రస్తుత సంస్థకి ఇచ్చే దానికంటే తక్కువ ఖర్చుకే పారిశుధ్య పనులు నిర్వహించడానికి ప్రజల స్వచ్ఛంద సేవా సంస్థ సిద్ధంగా ఉందని అన్నారు. అధికారులను కూడా కోరడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుత సంస్థ దోచుకున్న సొమ్మును ప్రభుత్వం రికవరీ చేస్తేనే పారిశుధ్య పనులు చేపడతామన్నారు.

నృత్య పోటీల్లో బాలభవన్ చిన్నారుల ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజా ఉత్సవాల సందర్భంగా యానాం ప్రభుత్వ పాలనా యంత్రాంగం శనివారం నిర్వహించిన నృత్య పోటీల్లో జవహర్ బాలభవన్‌కు చెందిన శాస్త్రీయ నృత్య విభాగం చిన్నారులు విశేష ప్రతిభను కనబరిచి బహుమతులను గెలుచుకున్నారు. శాస్త్రీయ నృత్య విభాగంలో మొదటి బహుమతిని కరక జ్యోతిక నాగలక్ష్మిదుర్గ బృందం మొదటి బహుమతిగా రూ.20 వేలు నగదును గెలుసుకుంది. ద్వితీయ స్థానాన్ని సబ్బతి వెన్నెల, తిక్కిరెడ్డి విజయలక్ష్మిలు రూ.15 వేలు నగదును గెలుచుకున్నారు. తృతీయ స్థానాన్ని పెన్నాడ అలేఖ్య బృందం రూ.10 వేలను గెలుచుకుంది. కన్సోలేషన్ బహుమతిగా రూ.5 వేలు నగదును ఆలువల్లు విన్మయశ్రీ తో పాటు అరదాడి కాశ్విలు గెలుచుకున్నారు. విజేతలను విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్, బాలభవన్ సూపర్‌వైజర్ చింతా కొండలరావు, శాస్త్రీయ నృత్య కళాకారిణి వాసిరెడ్డి శ్రీవాత్సవి, కరక రామకృష్ణ, శేరు విష్ణుమూర్తి, కాశీ జ్యోత్స్న, మల్లాడి లక్ష్మణరావు, మహేంద్రవాడ నరసింహమూర్తి, తల్లితండ్రులు అభినందించారు.

బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి - యానాం

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో స్థానిక రీజెన్సీ జూనియర్ కళాశాలలో లో బ్లాక్ లెవెల్ స్పోర్ట్ మీట్ శనివారం నిర్వహించారు. కళాశాల యువతీ యువకులకు వాలీ బాల్, కబడ్డీ, రన్నింగ్, సైక్లింగ్ ఆటలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలుకు రీజెన్సీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పిఎం.ప్రసాద రావు చేతులమీదుగా బహుమతులు, ప్రశంస పాత్రలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

10 నెలలుగా జీతాల్లేని కార్మికులు

ప్రజాశక్తి - యానాం

యానాం మున్సిపాలిటీలో పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న హెస్ఆర్ స్క్వేర్ సంస్థకు 10 నెలల నుంచి పుదుచ్చేరి ప్రభుత్వం బిల్లులు ఇవ్వడం లేదని, దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సంస్థ ప్రతినిధి పివి రాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలో 14వార్డుల్లో 90 మంది కార్మికులు, 21 మంది వార్డు సూపర్‌వైజర్స్, 10 ట్రాక్టర్లు, నాలుగు ట్రక్కులు, 10 ఇ-రిక్షాలతో ప్రతిరోజు ఉదయం 5 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తున్నాయని తెలిపారు. కార్మికుల జీతాలను వారి బ్యాంకు అకౌంట్లలో నేరుగా జమ చేస్తున్నట్లు తెలిపారు. అయితే సంబంధిత అధికారులు తమకు సహకారం అందించడం లేదని, వ్యర్థాలను డంప్ చేయడానికి స్థలాన్ని సూచించమని కోరినా పట్టించుకోవడం లేదన్నారు. బిల్లుల కోసం పుదుచ్చేరి ఎల్ఎడి శాఖకు ఎన్నోసార్లు విన్నవించినా స్పందన లేదన్నారు. బిల్లులు రాకపోవడంతో బయటనుంచి ఋణాలు తీసుకుని కేవలం 110 రోజుల్లో 7 నెలల జీతాలు, వాహనాల అద్దెలు రూ.2కోట్లు చెల్లించినట్లు తెలిపారు. తమపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రజారోగ్యం దృష్ట్యా అందరూ రాజకీయాలకతీతంగా వ్యవహరించాలని కోరారు.

ఆదిత్యలో ముగిసిన 5 రోజుల వర్క్‌షాపు

ప్రజాశక్తి - గండేపల్లి



సదస్సులో మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధి

ఆదిత్య ఇసిఇ విభాగంలో ఎపిఎస్ఎస్‌డిసి సహకారంతో 5 రోజులుగా జరుగుతున్న వర్క్‌షాపు శని వారంతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శిక్షణా తరగతులు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ /ప్లాట్‌ఫార్మ్ /సాఫ్ట్ వేర్‌పై వివిధ రియల్ టైమ్ అప్లికేషన్‌లతో ఒక సేవగా బహిర్గతం చేయడానికి వీలు కల్పిస్తాయన్నారు. విద్యార్థులు తమ సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి హ్యాండ్ ఆన్ వర్క్ షాప్‌లో ఎక్కువగా పాల్గొనాలని సూచాఇంచారు. ఎపిఎస్ఎస్‌డిసి ప్రతినిధి జె.లోవరాజు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ జెడి.వెంకటేష్, వి.సత్యనారాయణ, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ సంజీవ్‌కుమార్, కోఆర్డినేటర్లు డాక్టర్ ఎఎల్.సిరిధర్, డాక్టర్ ఆకాష్‌కుమార్‌గుప్తా, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు సుగర్, బిపి, కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

మీడియాతో మాట్లాడుతున్న కొండలరావు

సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్‌లో ఆదివారం ఫ్రెండ్స్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బిపి, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ విప్పర్తి కొండలరావు చెప్పారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూనియర్ కళాశాలలో నిర్వహించే వైద్య శిబిరానికి విజన్ హాస్పిటల్ జనరల్ డయాబెటిక్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎస్.మహోన్నత్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.మాధురి మహోన్నత్ పాల్గొని వైద్య సేవలు అందిస్తారన్నారు. బిపి, షుగర్‌తో పాటు కంటి పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరాన్ని సామర్లకోట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ సైపుల్లా, జాయింట్ సెక్రెటరీ నక్క శ్రీనివాసరావు, సత్యానందం పాల్గొన్నారు.

మేనరికపు వివాహాలతో అనర్థాలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

బుర్ర కథ ద్వారా వివరిస్తున్న కళాకారులు

నాగులాపల్లి పిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో కోన పాపపేట, శ్రీరాంపురం గ్రామాల్లో మేనరికం వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో మేనరికం వివాహాల వల్ల తలసేమియా, హీమఫీలియా వంటి జన్యుపరమైన వ్యాధులు వస్తాయని వివరిస్తూ శనివారం రమణబాబు కళా జాతర టీం, జబర్దస్త్ ఆర్టిస్టులు బుర్ర కథ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిచ్చా, హెచ్ఎస్ అప్పారావు, హెచ్ఇ గౌరీశ్వరి, హెచ్‌వి జ్యోతిప్రసన్నకుమారి, హెల్త్ అసిస్టెంట్ కాకరపల్లి గంగాధర్ శ్రీనివాసరావు, ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అపరాల సాగుపై అవగాహన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

అపరాల సాగుపై తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై శనివారం మండలంలోని ఎ.విజయనగరం, దుర్గాడ గ్రామాల రైతులకు అవగాహన నిర్వహించారు. రైతులు రెండో పంటగా వేస్తున్న మినుం పంటపై తీసుకోవాల్సిన సస్యరక్షణ గురించి పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎ.సీతారామశర్మ, పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.స్వాతి వివరించారు. మినుము విత్తన మోతాదు, విత్తన శుద్ధి ఒక కేజీ విత్తనానికి 5 గ్రాములు ఇమ్మిడా క్లోపిడ్ కలిపి విత్తన శుద్ధి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

నీటి పక్షుల గణనపై శిక్షణ

ప్రజాశక్తి - తాళ్ళరేవు

అంతర్జాతీయ నీటి పక్షుల గణనపై శిక్షణా కార్యక్రమం కోరంగి బయోడైవర్సటీలో ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్.వరప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగింది. పక్షుల గణనకు బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ, బర్డ్స్ వాచర్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, డెక్కన్ బర్డ్స్ హైదరాబాద్, ఎడబ్ల్యుసిఎస్, డబ్ల్యుఐ. వంటి సంస్థలతోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు ఈ పక్షుల గణన చేపట్టనున్నారు. పక్షులను గుర్తించడం, గణన చేయడం, పక్షుల గణన ఉపయోగాలపై నిర్వహించిన శిక్షణ అవగాహన సదస్సులో నీటి పక్షులను వాటి రంగు, లక్షణాలు, ఏ జాతి పక్షిని ఏ విధంగా గుర్తించాలి అనే విషయాలను నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎపి. స్టేట్ కోఆర్డినేటర్ శ్రీరామ్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అటవీశాఖ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్.వరప్రసాద్, రీసెర్చ్ సైంటిస్ట్ మహేష్ తదితరులు పర్యవేక్షిస్తారు.

వల్లభ స్వామికి రూ.1.28 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు రూ.1,28,743 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 73,150, అన్నదాన విరాళాల ద్వారా రూ.38,813, కేశఖండన ద్వారా రూ.1,960, తులాభారం ద్వారా రూ.300, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.14,520 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, యాత్రికులకు సేవలు అందించారు.

మర్రిపాకలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని మర్రిపాక గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ పూర్ణిమ పిల్లలకు, గణితాభివృద్ధి, సృజనాత్మకతపై అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు ఆర్గానిక్ పంటల ద్వారా ఆకుకూరలను తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బస్టాండులో ప్రయాణికులకు దొంగతనాలు జరుగుతున్న తీరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్యాక్రమంలో ఎస్ఐ మౌనిక పాల్గొని మాట్లాడారు. బస్సులో ప్రయాణించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. సామాన్లు పట్ల, మెడలో ఆభరణాల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే యువత ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ లేకుండా ప్రయాణించవద్దన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, గాడిమొగ

కొటేషన్ ప్రకటన

రి.క. నెం. /2024 తేదీ.17-12-2024

ది.23.12.24 సంవత్సరం తేదీ సోమవారం మధ్యాహ్నం 1.00 నుండి 2.00 గంటల సమయం నందు కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం గాడిమొగ గ్రామపంచాయితీకి అవసరమైన ఈ క్రింది వివరించిన యంత్ర సామాగ్రి మరియు ఆటోమొబైల్స్ వాహనములు కొటేషను ద్వారా సప్లై చేయుటకు కొటేషన్ కోరబడుచున్నవి. సదరు కొటేషన్లును గాడిమొగ గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారికి అందజేయవలెననియు మధ్యాహ్నం 2.00 గంటలకు సమయంన వచ్చిన కొటేషన్లు స్వీకరించబడుననియు పంచాయితీకి వచ్చిన కొటేషన్లు కొటేషన్ దారుల సమక్షములో తక్కువ కొటేషన్ ఎంపిక చేసి శ్రీ జిల్లా పంచాయితీ అధికారి కాకినాడ జిల్లా కాకినాడ వారి నుండి అనుమతి ఉత్తర్వులు పొంది వర్క్ ఆర్డర్ ఇవ్వబడుననియు సప్లై చేయు కొటేషన్ దార్లకు పంచాయితీ నిధుల లభ్యతను బట్టి సొమ్ము ఈ గ్రామపంచాయితీ సాధారణ నిధుల నుండి చెల్లించబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

వ.నెం.	యంత్ర సామాగ్రి/ఆటోమొబైల్ వాహనం	సప్లై చేయు సంఖ్య
1	2024-2025 సం.నకు అవసరమైన 63 కెవి జనరేటర్లు సరఫరా	2
2	2024-2025 సం.నకు వాటర్ ట్యాంకర్లు 5000 లీటర్లు కెపాసిటీ గలవి సరఫరా	2
3	2024-2025 సం.నకు వాటర్ ట్యాంక్ టైర్లు సరఫరా	4

సం/- శ్రీమతి కామాడి గోవ లక్ష్మి
సర్పంచ్, గ్రామపంచాయితీ, గాడిమొగ
కాకినాడ జిల్లా

సం/- కె.వెంకటరత్నం
గ్రామపంచాయితీ, గాడిమొగ
కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం

శ్మశాన వాటిక కోసం దళితుల విజ్ఞప్తి

గొల్లప్రోలు: దళితుల శ్మశాన వాటిక కోసం శనివారం దళితులు సమాలోచన సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల దళితుల స్మశాన వాటిక వద్ద డంపింగ్ యార్డుకు ఫెన్సింగ్ గోడ నిర్మాణ పనులను వారు అడ్డుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆర్‌డిఒ మల్లిబాబు 2022కు ఏ స్థలం అయితే డంపింగ్ యార్డ్‌కి ఉపయోగించమో దాన్ని ఉంచుకుని మిగిలిన స్థలాన్ని దళితుల స్మశానానికి ఇస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో 6 నెలల వరకు డంపింగ్ యార్డ్‌కు వాడుకుని, తరువాత మొత్తం స్థలాన్ని దళితుల స్మశాన వాటికకు అప్పగించాలని తీర్మానించారు.

అంగన్‌వాడీ బాలల విద్యపై సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని పులిమేరు అంగన్‌వాడీ కేంద్రంలో బాలలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న బోధనా పద్ధతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కేంద్రానికి పిల్లలను పంపించడం వల్ల వారిని కొత్తగా బడిలో చేర్పించి నప్పుడు కొత్తదనం, భయం లేకుండా బడి వాతావరణంలో ఇమిడి పోతారన్నారు. అనంతరం తల్లులకు బియ్యం, పప్పులు, నూనె, బాల సంజీవిని కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా రూప్‌కుమారి, తల్లులు లక్ష్మి, నాగమణి, సుబ్బయ్యమ్మ, లావణ్య, వీర రాఘవ, భవాని, భారతి, జ్యోతి పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక హ్యాపీ హోమ్ 2వ వార్షికోత్సవ సందర్భంగా పేద మహిళలకు, వృద్ధులకు వస్త్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత కరణం ఏడుకొండలు మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా పేదలకు, వితంతువులు, వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పెద్దాపురం కేంద్రంగా ఆరేళ్ల పేదలకు సేవలు అందించానని, సామర్లకోటలో గత రెండేళ్లుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హ్యాపీ హోమ్ వార్షికోత్సవం పరిష్కరించుకుని ఖాతాదారులకు ప్రతి వస్తువు మీద డిస్కౌంట్తో ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు టి.నాగమణి, కరణం సత్యవేణి పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

మహిళలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం లైన్స్ క్లబ్ సహకారంతో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. శనివారం శాంతి ఆశ్రమంలో సేవలు అందిస్తున్న 35 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని క్లబ్ నిర్వాహకులు డొంకాడ గిరి తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు మచ్చ నాగేశ్వరరావు, కాలిపోయిన సత్యనారాయణ, రమేష్‌బాబు, ల్యాబ్ వాసు, పొన్నాడ సూరిబాబు, అడప సత్తిబాబు, పాల్గొన్నారు

ప్రకటన

నా క్లయింటు తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి కాపురస్తులు **వనుం సత్యనారాయణ గారి కుమారుడు వనుం వెంకటరమణ** వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు యొక్క చిన్న కుమారుడు వనుం సతీష్‌కుమార్ చెడు వ్యసనములకు లోనయి గత కొద్ది సంవత్సరముల నుండి అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని ఉన్నాడు. అటులనే చాలా బ్యాంకుల నుండి పర్సనల్ లోనులు, బిజినెస్ లోనులు, క్రెడిట్ కార్డ్ లోన్స్‌గా చాలామంది వద్ద తన సొంత అవసరముల కోసం అప్పులు చేసి ఉన్నారని నా క్లయింట్లుకు తెలియ వచ్చినది. సదరు వనుం సతీష్‌కుమార్ చేసిన బాకీలకు నా క్లయింటుకు ఏవిధమైన సంబంధం లేదు. నా క్లయింటు కుమారుడు వనుం సతీష్‌కుమార్ చేసినటువంటి బాకీలకు నా క్లయింటు ఎన్నడు హామీ గాని, జామిన్ గాని పెట్టి ఉండలేదు. కావున సదరు నా క్లయింటు కుమారుడు గత రెండు (2) నెలలు నుండి ఇంటికి కూడా రావడంలేదు. నా క్లయింటు కుమారుడు చేసినటువంటి బాకీలు వసూలు నిమిత్తంగా నా క్లయింటు యొక్క ఇంటికి గాని, షాపునకు గాని ఎవరైన వచ్చి పరుష పదజాలం ఉపయోగించిన నా క్లయింటును ఏ రూపంలో బెదిరించినా నా క్లయింటు సదరు వ్యక్తులపై లేక సంస్థలపై లేక సంస్థల యొక్క ఏజెంట్లుగా తెలియపర్చుకొని ఇంటికి వచ్చిన వారిపై నా క్లయింటు తగు సివిల్ మరియు క్రిమినల్ చట్టపరమైన చర్యలు తీసుకొందురు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

కె.జగదీష్‌కుమార్
రాజమండ్రి అడ్వకేట్
04-01-2025 రాజమండ్రి

పాస్‌పోర్టు పడిపోయినది

కాజులూరు మండలం బంధనపూడి గ్రామానికి చెందిన గుజ్జారపు రత్నసునీతకు చెందిన పాస్‌పోర్టు నెం:**K.2289893** గల పాస్‌పోర్టు 15-09-2024 కాకినాడ నుండి యానం వచ్చుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌నందు సంప్రదించవలెను.

గుజ్జారపు సునీత
C/o.నెక్కంటి శ్రీ కృష్ణా మాధవరావు
డోర్ నెం.2-20-3, బంధనపూడి గ్రామం
మెగలిపాలెం, కాజులూరు మండలం
కాకినాడ జిల్లా, సెల్ : 9502527777

ప్రకటన

కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణానికి చెందిన **గుత్తుల రాజ రాజేశ్వరి** W/o. నాగేశ్వరరావు (లేటు) తెలియజేయునది ఏమనగా నా అసలు పేరు గుత్తుల రాజ రాజేశ్వరి. అలాగే **గుత్తుల రాజేశ్వరి** అని కూడా నన్ను పిలుస్తుంటారు. ఈ రెండు పేర్లు నా ఒక్కరికే చెంది వేరే వ్యక్తికి కానివై వున్నవి. వీటికి ఎవరికైనా అభ్యంతరం వున్న ఎడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులు లోగా అభ్యంతరాలు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలసిందిగా యావన్మందికి తెలపడమైనది.

గుత్తుల రాజరాజేశ్వరి
W/o. నాగేశ్వరరావు, D.No.3-8-10,
కుమ్మరి వీది, సామర్లకోట,
కాకినాడ జిల్లా, సెల్ : 9052254811

జనరల్ నోటీస్
సీనియర్ సివిల్ జడ్జి పెద్దాపురం వారి కోర్టులో
SOP.No.3/2024

Between
మంతెన లక్ష్మీ సౌజన్య మరియు తదితరులు ...పిటిషనర్
(లేరు) ...రెస్పాండెంట్

వారసత్వ సర్టిఫికెట్ నోటీసు

పైన తెలిపిన పిటీషనర్‌కు (లేటు) మంతెన శ్యామలాదేవి గారు వ్రాసిన వీలునామా ద్వారా వారసుడు అయి, ఆవిడ మరణానంతరము ఆవిడ సేవింగ్స్ ఆకౌంట్ ఖాతాలో నిల్వను తీసుకొనుటకు, అలాగే ఆవిడకు సంబందించిన ఎంప్లాయిస్ బెనిఫిట్స్‌ను పిటీషనర్ తీసుకొనుటకు ఎవరికైన అభ్యంతరాలున్నచో సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో (పెద్దాపురం) ఉదయం **10.30** గం॥నుండి సాయంత్రం 5గం॥ లోపుగా తెలుపగలరు. అని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది. లేనిచో కోర్టు వారు తదుపరి ఆర్డరు జూరీ చేయుదురు
(ఇది శ్రీ కోర్టు ఆర్డరు ప్రకారం జారీ చేయబడిన నోటీసు)

R.VENKATA REDDY
పెద్దాపురం Advocate,
03-01-2025 Prathipadu.

NOTICE
IN THE COURT OF THE VIIth ADDITIONAL DISTRICT JUDGEPEDDAPURAM
I.A.No. 223 of 2023 in O.S.No. 36 of 2023

Between:
Batcha Aravala Raju .. **Plaintiff/Petitioner**
AND
1. Bandaru Rajiv Kumar
2. Medicharla Saisatya Saharash
(2nd Defendant being Minor represented by Guardian 1st Defendant)
..Defendants/Respondents

TO,
2nd Defendant/Respondent: Medicharla Saisatya Saharsh S/o Late Medicharla Swetha Haritha , aged 7 years, D.No.5-107, Ramachandrapuram village hamlet of Tamarada Village, Thamarada post, Kirlampudi Mandal, Prathipadu JCJ
[**2nd Defendant/Respondent** being Minor represented by Guardian i.e., **1st Defendant /Respondent** i.e, Bandaru Rajiv Kumar S/o Late Bandaru Suresh Kumar, aged 41 years, D.No.5-107, Ramachandrapuram village hamlet of Tamarada Village, Thamarada post, Kirlampudi Mandal, Prathipadu JCJ]
Whereas the Plaintiff/Petitioner filed the above I.A.223 of 2023 against you and Hon'ble Court ordered notice to you in the I.A, you evaded to receive notice in I.A.223 of 2023. The Hon'ble VIIth Additional District Judge, Peddapuram ordered notice to you by Publication and hence you are hereby called upon to appear before the court on 09/01/2025 at 10.30 A.M and if you fail to do so I.A.223 of 2023 will be decided in your absence

ADVOCATE FOR PLAINTIFF
Varanasi Veerabhadra Rao
Advocate, Peddapuram
Mobile: 9059038580

SUMMONS
IN THE COURT OF THE VIIth ADDITIONAL DISTRICT JUDGE PEDDAPURAM
O.S.No. 36 of 2023

Between:
Batcha Aravala Raju **...Plaintiff**
AND
1. Bandaru Rajiv Kumar
2. Medicharla Saisatya Saharash
(2nd Defendant being Minor represented by Guardian 1stDefendant) **..Defendants**

TO,
2nd Defendant: Medicharla Saisatya Saharsh S/o Late Medicharla Swetha Haritha, aged 7 years, D.No.5-107, Ramachandrapuram village hamlet of Tamarada Village, Thamarada post, Kirlampudi Mandal, Prathipadu JCJ
[2nd Defendant being Minor represented by Guardian i.e., 1st Defendant i.e, Bandaru Rajiv Kumar S/o Late Bandaru Suresh Kumar, aged 41 years, D.No.5-107, Ramachandrapuram village hamlet of Tamarada Village, Thamarada post, Kirlampudi Mandal, Prathipadu JCJ]
Whereas the Plaintiff filed the above suit against you for specific performance and other reliefs and Hon'ble Court ordered suit summons in the suit, you evaded to receive summons in the Suit. The Hon'ble VIIth Additional District Judge, Peddapuram ordered service of summons to you by Publication and hence you are hereby called upon to appear before the court on 09/01/2025 at 10.30 A.M and if you fail to do so the suit will be decided in your absence

ADVOCATE FOR PLAINTIFF
Varanasi Veerabhadra Rao
Advocate, Peddapuram
Mobile: 9059038580